నార్సింగ్, న్యూస్‌లైన్: నార్సింగ్ పోలీసుల కథనం ప్రకారం... మియాఖాన్‌గడ్డ నివాసి బాలాస్వామి(42) శుక్రవారం రాత్రి జనవాడ నుంచి మియాఖాన్‌గడ్డకు వస్తోండగా బస్టాప్ వద్ద వెనక నుంచి వచ్చిన ఆటో (ఏపీ 28 ఎక్స్ 8701) ఢీకొట్టింది. దీంతో సైకిలిస్టుకు గాయాలయ్యాయి. కేసు దర్యాప్తులో ఉంది.

---

# విద్యార్థులకు విషయ పరిజ్ఞానం అవసరం



**'పొటెన్‌జియా-13' సావనీర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం**

నార్సింగ్, న్యూస్‌లైన్: విద్యార్థులు ప్రతి అంశంలో పూర్తి స్థాయి పరిజ్ఞానాన్ని సంపాదించాలని జేఎన్‌టీయూ ఈఈఈ శాఖ అధిపతి డాక్టర్ ఎమ్.శుష్మ పేర్కొన్నారు. గండిపేట్ మహాత్మాగాంధీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ శాఖ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల సదస్సును నిర్వహించారు. సావనీర్ విడుదల చేశారు. సదస్సుకు పలు ఇంజినీరింగ్ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పలు అంశాల్లో పాలుపంచుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ... తక్కువ విద్యుత్‌తో ఎక్కువ పనిచేసే పరికరాలను తయారు చేసేందుకు విద్యార్థులు పరిశోధనలు చేయాలని ఈ అంశంలో అధ్యాపకులు తమ పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. ఎనర్జీ కన్‌జర్వేషన్ మిషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఈఆర్‌పీఎన్ రావు మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమోహన్‌రెడ్డి, కార్యక్రమ కన్వీనర్ బి.నర్సింహారెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ రవిచంద్ర మారోజు తదితరులు పాల్గొన్నారు.